సాక్షి
బుధవారం I
జూన్ I 7 I 2017

Portal Updates:
www.sakshieducation.com
→ 736 Trainee Posts at Visakhapatnam Steel Plant
→ 33 Research Officers & Manager Posts at IOC
→ Admissions: B.Sc. Community Science at PJTSAU, Hyd.

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం



Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

# 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషియనోగ్రఫీ' ఎక్కడ ఉంది?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.




## మాదిరి ప్రశ్నలు

1. 2017 మేలో ఐక్యరాజ్య సమితి 'హాబిటాట్' 26వ పాలకమండలి సమావేశాన్ని ఏ నగరంలో నిర్వహించారు?
   1) నైరోబి 2) న్యూయార్క్
   3) క్విటో 4) పారిస్
2. 2017 మేలో డబ్ల్యూఎఫ్ అథ్లెట్స్ కమిషన్‌లో సభ్యురాలిగా ఎంపికైన భారతీయ క్రీడాకారిణి ఎవరు?
   1) సైనా నెహ్వాల్ 2) పి.వి. సింధూ
   3) గుత్తా జ్వాలా 4) అశ్వినీ పొన్నప్ప
3. కింది వాటిలో ఏ యుద్ధనౌకపై ఇటీవల భారతీయ స్టేట్ బ్యాంక్ ఏటీఎంను ఏర్పాటు చేశారు?
   1) ఐఎన్ఎస్ ఖందేరి
   2) ఐఎన్ఎస్ కోల్‌కతా
   3) ఐఎన్ఎస్ విక్రమాదిత్య
   4) ఐఎన్ఎస్ చెన్నై
4. పీఎస్ఎల్‌వీ సీ-37 రాకెట్ ఒకేసారి అమెరికాకు చెందిన ఎన్ని ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించింది?
   1) 104 2) 101 3) 99 4) 96
5. ప్రవాసీ భారతీయ దివస్ (ఐబీడీ)ని తొలిసారి ఎప్పుడు నిర్వహించారు?
   1) 2002 2) 2003
   3) 2004 4) 2005
6. 2017 జనవరిలో భారత తొలి అంతర్జాతీయ ఎక్స్ఛేంజ్ (ఐఎన్ఎక్స్)ను ఎక్కడ ప్రారంభించారు?
   1) ముంబై 2) న్యూఢిల్లీ
   3) గాంధీనగర్ 4) బెంగళూరు
7. కింది వారిలో 2017 జనవరిలో పద్మశ్రీ పురస్కారం లభించని వారెవరు?
   1) దీపా మాలిక్ 2) దీపా కర్మాకర్
   3) సాక్షి మాలిక్ 4) వినేశ్ ఫోగత్
8. ఫిఫా ఉత్తమ క్రీడాకారిణి పురస్కారాన్ని గెలుచుకున్న కార్లీ లాయిడ్ ఏ దేశానికి చెందిన ఫుట్‌బాల్ క్రీడాకారిణి?
   1) అమెరికా 2) ఇంగ్లండ్
   3) కెనడా 4) బ్రెజిల్
9. అణ్వాయుధ పోటీని అడ్డుకోవడంలో విఫలమైందని ఆరోపిస్తూ భారత్‌పై ఏ దేశం పెట్టిన కేసును ఇటీవల అంతర్జాతీయ న్యాయస్థానం తోసిపుచ్చింది?
   1) పాకిస్తాన్ 2) ఫిజీ
   3) చైనా 4) మార్షల్ ఐలాండ్స్
10. కింది వాటిలో సరికాని జత ఏది?
    సంస్థ – కార్యాలయం
    1) సార్క్ – కాట్మండు
    2) బిమ్స్‌టెక్ – ఢాకా
    3) ఆసియాన్ – జకర్తా
    4) ఎపెక్ – మనీలా
11. కింది వాటిలో ఏ దేశానికి చెందిన వ్యక్తి ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శిగా పనిచేయలేదు?
    1) పోర్చుగల్ 2) నార్వే
    3) డెన్మార్క్ 4) స్వీడన్
12. వెనిజులా ఏర్పాటు చేసిన 'హ్యూగో చావెజ్ శాంతి బహుమతి'ని తొలిసారిగా ఏ దేశాధ్యక్షుడికి అందజేశారు?
    1) క్యూబా 2) రష్యా
    3) చైనా 4) బ్రెజిల్
13. రూ. 1000, రూ. 5000, రూ. 10,000 నోట్లను ఎప్పుడు రద్దు చేశారు?
    1) 1954 2) 1968
    3) 1978 4) 1975
14. కింది వాటిలో మానవ రహిత వైమానిక వాహనం (యూఏవీ) ఏది?
    1) పృథ్వీ-2 2) ధనుష్
    3) తేజస్ 4) రుస్తోం-2
15. లక్కీ గ్రాహక్ యోజన, డిజిధన్ వ్యాపార్ యోజనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఎన్ని కోట్ల రూపాయల విలువైన నగదు బహుమతులను అందజేసింది?
    1) 370 2) 340 3) 270 4) 240
16. ప్రభుత్వానికి అన్ని రకాల మొత్తాలను ఎలక్ట్రానిక్ విధానంలో చెల్లిస్తే, వాటిపై కొంత రాయితీ లేదా కొంత నగదును వెనక్కి ఇవ్వాలని సూచించిన కమిటీకి చైర్మన్ ఎవరు?
    1) అమితాబ్ కాంత్
    2) అరవింద్ పనగారియా
    3) రతన్ వతల్ 4) నందన్ నీలేకని
17. 'గవర్నెన్స్ విత్ డిఫరెన్స్' పుస్తక రచయిత?
    1) అల్లం నారాయణ
    2) జూలూరి గౌరీ శంకర్
    3) ఘంటా చక్రపాణి
    4) జ్వాలా నర్సింహారావు
18. ససాన్ ఆల్ట్రా మెగా పవర్ ప్రాజెక్ట్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) అరుణాచల్ ప్రదేశ్
    2) మధ్యప్రదేశ్ 3) బిహార్
    4) పశ్చిమ బెంగాల్
19. కంప్యూటర్ శాస్త్రవేత్త విజయ్ భట్కర్ కింది వాటిలో ఏ విశ్వవిద్యాలయ చాన్స్‌లర్?
    1) జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం
    2) విశ్వభారతి విశ్వవిద్యాలయం
    3) ఢిల్లీ విశ్వవిద్యాలయం
    4) నలంద విశ్వవిద్యాలయం
20. 2017 జనవరి 7న మరణించిన మారియో సోరెస్ ఏ దేశానికి ప్రధానమంత్రిగా, అధ్యక్షుడిగా పనిచేశారు?
    1) పోర్చుగల్ 2) ఫ్రాన్స్
    3) బ్రెజిల్ 4) స్పెయిన్
21. సుప్రీంకోర్టు నలుగురు సభ్యులతో బీసీసీఐకి నూతన పాలకవర్గాన్ని నియమించింది. ఈ కమిటీలో సభ్యుడు కాని వారెవరు?
    1) రామచంద్ర గుహ
    2) విక్రమ్ లిమాయే
    3) వినోద్‌రాయ్ 4) అజయ్ షిర్కే
22. రానున్న మూడు ఒలింపిక్స్ క్రీడల నిర్వహణకు కార్యాచరణ రూపొందించడానికి ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్‌లో కింది వారిలో ఎవరికి చోటు దక్కింది?
    1) అభినవ్ బింద్రా 2) పుల్లెల గోపీచంద్
    3) వీరేన్ రస్కిన్హా 4) పై ముగ్గురికీ
23. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషియానోగ్రఫీ ఎక్కడ ఉంది?
    1) గోవా 2) కేరళ
    3) తమిళనాడు 4) ఒడిశా
24. 2017 ఏప్రిల్‌లో భారత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ.. 'యంగ్ సైంటిస్ట్ అవార్డ్'ను ఎవరికి అందజేశారు?
    1) శంతను బెనర్జీ 2) అభిషేక్ సాహా
    3) ప్రదీప్ కుమార్ నాయక్
    4) సంతోష్ కుమార్ రే
25. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (ఎన్ఐడీ) శాశ్వత క్యాంపస్‌ను ఎక్కడ ఏర్పాటు చేయనున్నారు?
    1) అమరావతి 2) తిరుపతి
    3) కాకినాడ 4) విశాఖపట్నం
26. ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజిటల్ టెక్నాలజీస్ (ఐఐడీటీ)ను ఎక్కడ ఏర్పాటు చేశారు?
    1) హైదరాబాద్ 2) తిరుపతి
    3) గాంధీనగర్ 4) అహ్మదాబాద్
27. అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎన్నికైన కేంద్ర మంత్రి ఎవరు?
    1) శరద్ పవార్ 2) వీరప్ప మొయిలీ
    3) ప్రఫుల్ పటేల్ 4) కె.వి. థామస్
28. టాటా సన్స్ ప్రస్తుత చైర్మన్ ఎవరు?
    1) సైరస్ మిస్త్రీ
    2) రతన్ టాటా 3) ఎస్. రామదొరై
    4) ఎన్. చంద్రశేఖరన్

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 1 | 2) 2 | 3) 3 | 4) 4 | 5) 2 |
| 6) 3 | 7) 4 | 8) 1 | 9) 4 | 10) 4 |
| 11) 3 | 12) 2 | 13) 3 | 14) 4 | 15) 2 |
| 16) 3 | 17) 4 | 18) 2 | 19) 4 | 20) 1 |
| 21) 4 | 22) 4 | 23) 1 | 24) 2 | 25) 1 |
| 26) 2 | 27) 3 | 28) 4 | | |

## జనరల్ సైన్స్, సైన్స్ & టెక్నాలజీ

1. ఉపయుక్త-నిరుపయుక్త సూత్రం, ఆర్జిత గుణాల అనువంశికతను ప్రతిపాదించిన శాస్త్రవేత్త?
   1) డివ్రీస్ 2) లామార్క్
   3) డార్విన్ 4) అఘస్ట్‌వీస్‌మాన్
2. చనిపోయిన ఎర్ర రక్తకణాలను (RBC) ఏ అవయవం నిర్మూలిస్తుంది?
   1) కాలేయం 2) ప్లీహం
   3) అస్థిమజ్జ 4) 1, 2
3. కింది వాటిలో లింగ సహలగ్న లక్షణం ఏది?
   1) క్షయ వ్యాధి
   2) దూరపు వస్తువులు కనిపించకపోవడం
   3) దొడ్డికాళ్లు 4) వర్ణ అంధత్వం
4. 'సూసైడల్ బ్యాగ్స్' (కణాల ఆత్మహత్య సంచులు) అని వేటిని పిలుస్తారు?
   1) గాల్జి సంక్లిష్టం
   2) మైటో కాండ్రియా
   3) హరిత రేణువు 4) లైసోజోమ్స్
5. భూగోళంలో అధిక శాతం కిరణజన్య సంయోగక్రియ ఏ మొక్కల్లో జరుగుతుంది?
   1) వృక్షాలు 2) పొదలు
   3) సముద్ర శైవలాలు
   4) బీజయుత మొక్కలు
6. 'ఎంజైమ్-జైమేజ్'ను తొలిసారిగా దేని నుంచి సంగ్రహించారు?
   1) బ్యాక్టీరియా 2) ఈస్ట్
   3) ఎశ్చిరీషియా 4) సోయాబీన్స్
7. బంగాళదుంపలను నిల్వ చేసినప్పుడు అవి మొలకెత్తకుండా నిరోధించడానికి వాడే హార్మోన్ ఏది?
   1) ఆక్సిన్లు 2) సైటోకైనిన్
   3) ఇథిలీన్
   4) అబ్‌సైసిక్ ఆమ్లం(ABA)
8. కింది వాటిలో సరైన జత ఏది?
   1) బయోడైవర్సిటీ డే – మే 22
   2) వరల్డ్ కిడ్నీ డే - మార్చి 9
   3) తలసేమియా డిసీజ్ డే – మే 8
   4) పైవన్నీ సరైనవే
9. జమ్ము-కశ్మీర్‌లో మాత్రమే పెరిగే పొప్లార్ వృక్షాల కలపను ప్రధానంగా వేటి తయారీకి ఉపయోగిస్తారు?
   1) ఫర్నీచర్ 2) రైలు పెట్టెలు
   3) క్రికెట్ బ్యాట్లు
   4) పండ్ల ప్యాకింగ్ బాక్సులు
10. ప్రపంచ క్షయ దినం(వరల్డ్ టీబీ– మార్చి 24)ను పురస్కరించుకొని భారత్‌లోని 104 జిల్లాల్లో రోగులకు ఇటీవల ఏ ఔషధాన్ని సరఫరా చేశారు?
    1) బెడాక్విలిన్ 2) క్వినైన్
    3) పెన్సిలిన్ 4) క్లోరోక్విన్
11. ఓజోన్ పొర రక్షణ కోసం క్లోరోఫ్లోరో కార్బన్‌ల వాడకాన్ని తగ్గించాలని చేసుకున్న ఒప్పందం ఏమిటి?
    1) క్యోటో ప్రోటోకాల్
    2) పారిస్ ఒప్పందం
    3) బెర్లిన్ ఒప్పందం
    4) మాంట్రియాల్ ప్రోటోకాల్ –1987
12. ఐ.సి.ఎ.ఆర్. (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్) గుర్తించిన కొత్త బి.టి. కాటన్ రకం విత్తనం ఏది?
    1) PAU Bt.1 2) F1861
    3) RS2013 4) పైవన్నీ
13. 2017 మే 5న ఇస్రో.. సమాచార విపత్తు నిర్వహణ రంగాల్లో సార్క్ దేశాలకు (పాకిస్తాన్ మినహా) సేవలందించడానికి ప్రయోగించిన ఉపగ్రహం ఏది?
    1) జీశాట్ – 9 2) కార్టోశాట్ –2A
    3) జీఎస్ఎల్‌వీ – ఎస్ 05
    4) కార్టోశాట్ –2డీ
14. ఇస్రో ప్రపంచ అంతరిక్ష పరిశోధనల్లోనే తొలిసారిగా పీఎస్ఎల్‌వీ-సి37 రాకెట్ ద్వారా ఫిబ్రవరి 15న ఒకేసారి ఎన్ని ఉపగ్రహాలను నింగిలోకి పంపి చరిత్ర సృష్టించింది?
    1) 103 2) 104 3) 105 4) 106
15. ఇటీవల తమిళనాడులోని కూడంకుళం అణువిద్యుత్‌కేంద్రం మొదటి యూనిట్‌ను జాతికి అంకితం చేశారు. దీన్ని ఏ దేశం సహకారంతో నిర్మించారు?
    1) అమెరికా 2) ఫ్రాన్స్
    3) రష్యా 4) జర్మనీ
16. పేస్‌మేకర్ కింది వాటిలో దేనికి సంబంధించింది?
    1) ఊపిరితిత్తులు 2) కాలేయం
    3) గుండె 4) మూత్రపిండం
17. డెక్స్‌ట్రో కార్డియా అంటే?
    1) చిన్న గుండె 2) పెద్ద గుండె
    3) గుండె కుడివైపు ఉండటం
    4) ఎడమ వైపు ఉండటం
18. రక్తపోటును కొలిచే సాధనం?
    1) థర్మామీటర్
    2) స్ఫిగ్మోమానోమీటర్
    3) లాక్టోమీటర్ 4) బారోమీటర్
19. హృదయ గరుకం (హార్ట్ మర్‌మర్) అనేది ఏ విధంగా వస్తుంది?
    1) పనిచేయలేని ఎట్రియం
    2) తెరుచుకున్న కవాటాలు
    3) కరోనరీ థ్రాంబోసిస్
    4) చిన్న అయోర్టా
20. బ్లూ బేబీ అంటే?
    1) ఒక ఇంగ్లిష్ సినిమా పేరు
    2) గుండె సంబంధ అనారోగ్యంతో జన్మించిన శిశువు
    3) ఒక నవల 4) ఏదీకాదు
21. గుండె నొప్పికి కారణం?
    1) రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ అడ్డురావడం
    2) గుండె కొట్టుకోవడం ఆగిపోవడం
    3) గుండెపై మెదడు అధికారం లేకపోవడం
    4) ఏదీకాదు
22. ఆరోగ్యంగా ఉన్న మనిషి గుండె చేసే రెండు చప్పుళ్ల మధ్య వ్యవధి?
    1) అర సెకన్ 2) ఒక సెకన్
    3) రెండు సెకన్లు 4) మూడు సెకన్లు
23. మానవ హృదయం ఒక?
    1) నాడీ జనకం 2) కండర జనకం
    3) కండర నిర్మితం + నాడీ జనకం
    4) ఏదీకాదు
24. ప్రపంచంలో మొదట గుండె మార్పిడి ఆపరేషన్ నిర్వహించింది ఎవరు?
    1) డోనాల్డ్ బెర్నార్డ్
    2) వేణుగోపాల్
    3) క్రిస్టియన్ బెర్నార్డ్
    4) భాస్కర్‌రావు
25. మనుషుల్లో సాధారణంగా ఉండే హృదయ స్పందన రేటు?
    1) 55 2) 72 3) 95 4) 120

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 4 | 3) 4 | 4) 4 | 5) 3 |
| 6) 2 | 7) 4 | 8) 4 | 9) 4 | 10) 1 |
| 11) 4 | 12) 4 | 13) 1 | 14) 2 | 15) 3 |
| 16) 3 | 17) 3 | 18) 2 | 19) 2 | 20) 2 |
| 21) 1 | 22) 2 | 23) 3 | 24) 3 | 25) 2 |

–డాక్టర్. సమ్మయ్య, సబ్జెక్టు నిపుణులు